14




# మాయలోకం

1945

Sarathi's

# MAYALOKAM

Producer Director .. G. RAMABRAHMAM ..

Starring

| | |
|---|---|
| KANNAMBA | Dr. SUBBARAO |
| SANTHAKUMARI | C. S. R. ........ |
| RAJAMMA | NAGESWARARAO |
| VARALAKSHMI | LANKASATYAM .. |

T. G. KAMALA & others

NARASU'S PROUD PRESENTATION.

# మాయలోకం

## తారాగణము

| | | |
|---|---|---|
| మాణిక్యాంబ | ... | కన్నాంబ |
| రత్నగంధి | ... | పి. శాంతకుమారి |
| యోజనగంధి | ... | ఎం. వి. రాజమ్మ |
| రంగసాని | ... | ఎస్. వరలక్ష్మి |
| లలిత | ... | టి. జి. కమలాదేవి |
| పెద్దరాణి | ... | పి. భానుమతి |
| కాంభోజరాజు | ... | డాక్టరు జి. వి. సుబ్బారావు |
| నవాభోజరాజు | ... | సి. ఎస్. ఆర్. ఆంజనేయులు |
| శరాబందిరాజు | ... | ఎ. నాగేశ్వరరావు |
| రాజకుమారులు | ... | లంక సత్యం<br>జె. రామరావు<br>మహబీర్ సింగ్ ఠాకూర్<br>బి. వరహాలరాజు<br>జి. నారాయణరావు |
| బ్రహ్మయ్య మంత్రి | ... | డాక్టరు జి. వి. సీతాపతి |
| శివుడు | ... | వేదాంతం రాఘవయ్య |
| కులగురువు | ... | ఎం. సి. రాఘవన్ |
| వైద్యులు | ... | జి. వీరవెంకయ్య<br>లింగం సుబ్బారావు |
| రాక్షసుడు | ... | వై. కృష్ణప్ప |

జె. గంగారత్నం, ఎం. సీతాబాయమ్మ, కాకినాడ రాజరత్నం, కమలాబాయి, ఎం.అన్నపూర్ణ, రాజబాల, సౌదామిని, సత్యవతి, అనూరాధ జి. వి. చిట్టి అంజనీబాయి, వి. రాజేశ్వరి, జె. కన్నియమ్మ, సుశీల, మాస్టరు పద్మనాభం, యం. శ్రీరాములు, ఓ. వి. సత్యనారాయణ, యం. శ్రీమన్నారాయణ, పి. వెంకటేశ్వరరావు, పి. ఆదిశేషు, కె. టి. ఎ. రావు నాయుడు, టి. వి. వైద్యలింగం మొదలగువారు.

స్టూడియో న్యూ టోన్

— డైరక్షన్ —

## గూడవల్లి రామబ్రహ్మం

D. Somanadha Sastry 1945
Vizianagaram

# మాయలోకం

## కథాసంగ్రహం

---

శంబరీపురాన్నేలే కాంభోజరాజుకు ఏడుగురు భార్యలు. ఆఖరుభార్య పేరు మాణిక్యాంబ. మొందటి ఆరుగురికీ ఆరుగురు కొడుకులున్నారు. కాని వాళ్లంతా ఆకుకు అందని, పోకకు పొందనివాళ్లు.

లేక లేక కడుపొచ్చిన మాణిక్యాంబకు సీమంతోత్సవం ఎంతో వైభవంగా జరుగుతుంటుంది. రాజు కులగురువుతో అక్కడికి వస్తాడు. కులవర్ధనుడూ, రాజాధిరాజూ కాదగిన సత్పుత్రుని గని వీరమాతవు గమ్మని కులగురువు మాణిక్యాంబను దీవిస్తాడు. అల్లాగే కావాలంటూ రాజు ఆదీవనకు ఊతయిస్తాడు. అదివిన్న పెద్దరాణికి ఆపాదమస్తకం మండిపోతుంది.

అసలే అసూయతో ఆవిరి కుడుము లాగా ఉడికిపోతున్న పెద్దరాణిని ఆపడ దాసీ లలిత—చిలిపిపిల్ల—ఆ మాటలూ యీమాటలూ అని రెచ్చగొడుతుంది. ఎల్లాగయినా మాణిక్యాంబను మంటగలపాలని పెద్దరాణి తక్కిన రాణులతో మంత్రాలోచన చేస్తుంది. అందరూ కలిసి ఒక పెద్ద ఎత్తు ఎత్తుతారు.

మాణిక్యాంబ తన సహజవాత్సల్యంతో సవతికొడుకులకు ఫలహారాలు పెడ్తూంటే ఆరుగురు రాణులూ అక్కడకు వచ్చి, ఆవిడమీద దుమ్మెత్తిపోసి, అక్కడున్న పాయసపు కూజాను ఎత్తుకుపోతారు.

మాణిక్యాంబ తన పిల్లలకు పాయసంలో విషం కలిపిపెట్టి తన కొంపకు నిప్పంటించడానికి తలపెట్టిందంటూ రాణులందరూ రాజుదగ్గర మొఱపెట్టుకొంటారు. రాజు గాభరాపడి పాయసాన్ని కుక్కముందర వేసి పరీక్షిస్తాడు. కుక్క తాకున చస్తుంది. పరువు, ప్రతిష్ఠలకు పెనగులాడే రాజు మాణిక్యాంబను న్యాయస్థానానికి పిలిపిస్తాడు.

ఆదర్శ హిందూ స్త్రీ లక్షణాలన్నీ అలవరుచుకొన్న మాణిక్యాంబ న్యాయస్థానంలో తనమీద ఆరోపింపబడ్డ నేరానికి ఎల్లాంటి సమాధానం చెప్పుకోడానికీ నిరాకరిస్తుంది. చేసేదిలేక న్యాయచట్టాని కనుగుణ్యంగా రాజు ఆమెకు దేశబహిష్కరణ దండన విధిస్తాడు.

తన జీవితపథంలో ఎల్లాంటి ఆశాజ్యోతి కన్పడక దేవునిమీద భారం వేసి మాణిక్యాంబ అడవుల్లో అల్లాడుతూ ఒక చోట మూర్ఛపడిపోతుంది. ఆర్తరక్షణ పరాయణుడైన శివుడు పార్వతితోగూడా అక్కడ ప్రత్యక్షమవుతాడు. శివుడు, పార్వతి కోయవాళ్లుగా మారి ఆమెను కోయగూడెంలోకి జేర్చి రక్షిస్తారు.

తొమ్మిదినెలలు గడచిన మాణిక్యాంబకు ఒకకొడుకు పుడ్తాడు. అతని పేరు శరాబందిరాజా. దొర పుట్టాడంటూ కోయలంతా ఆటలాడి, పాటలు పాడి తమ సంతోషాన్ని వెలిబుచ్చుతారు. అమ్మ శిక్షణక్రింద, శివుడి ప్రాపుక్రింద ఆ బాలుడు అన్ని విద్యలలో ఆరితేరినవాడయి రోజుకు ఒక తీరుగా పెరుగుతుంటాడు.

తన ప్రియపత్ని వియోగాన్ని భరించలేక రాజు కృంగి, కుమిలిపోతాడు. చపలులైన కొడుకులు, బూటకపు ప్రేమను చూపే భార్యలు ఆయనకు మనోవ్యథను పోగొట్టలేక పోతారు. నానాటికి ఆయన మరీ డీలాపడ్తాడు. మనోవ్యథ పెన్నైన రాచపుండుగా మారి ఆయన జీవితాన్ని మరీ దుఃఖభాజనంగా చేస్తుంది. మంచమెక్కిన రాజు దృష్టిని మాణిక్యాంబ మీదినుంచి మరల్చడానికి పెదరాణి ఎన్నోతిప్పలు బడుతుంది. కాని ఏం లాభం ఉండదు.

హేమాహేమీలైన వైద్యులంతా రాజు రోగాన్ని మార్చలేక గుడ్లు తేలేస్తారు. శాస్త్రీయుడైన ఒక వైద్యుడు ఆ రాచకురుపుకు ఆడదాన్ని ఎరగని పడుచు కుఱ్ఱాడి మెదడే అసలైన మందని బల్లగుద్ది చెప్తాడు. దేనికయినా తయారయ్యే రాజకుమారు లిది విని మేము తీసుకొస్తామంటూ బయార్లబడ్తారు.

వర్తమాన, భూత, భవిష్యత్తులు తెలిసిన శివుడు మాణిక్యాంబకు రాజు రాచపుండుతో బాధపడుతున్నాడని చెప్తాడు. మగడే దైవమనినమ్మిన మానవతి

మాణిక్యాంబకు ఆవార్త పిడుగులాగా తగుల్తుంది. శివుని ప్రేరణతో మాణిక్యాంబ శరాబందిని తండ్రి ప్రాణ సంరక్షణార్థం పంపిస్తుంది.

చిచ్చరపిడుగు శరాబంది కాంబరీపుర వీధుల్లో మందులమ్ముతుంటే రాజకుమారులు అతన్ని పట్టుకొని రాజభవనానికి దీసుకపోతారు. తన తలకొగలగొట్టి మెదడు తీయాలని రాజకుమారులు అట్టహాసం చేస్తుంటే తనూ ఒకవైద్యుణ్ణని, తనమందులుగూడా వాడి చూడనివ్వండని శరాబంది రాజును ప్రార్థిస్తాడు. రాజు సరేనంటాడు. రాచపుండుయొక్క, గూడు గుణం కావాలంటే ఒకమందు తయారు చేయాలసుంటుందని దానికి కావలసిన దినుసులు తెప్పించండని శరాబందిరాజకుమారులనుకోర్తాడు. రాజకుమారులు గుడ్లుతేలేస్తారు. తనదగ్గరున్న చిట్కాను ప్రయోగిస్తే రాజుకు ఎంతోబాధ ఉపశమిస్తుంది. ఆ మందుగూడా తీసుకొచ్చి తనపుండునుసమూలంగా నయం చేయమని రాజు శరాబందిని కోర్తాడు. కష్టానికిదగ్గ ప్రతిఫలంగా శరాబంది తనకు రాజ్యంయివ్వమని రాజును అడుగుతాడు. రాజు దానికిఒప్పుకొంటాడు. కోయకుంక రాజ్యం కొట్టేయడానికి ఉంకిస్తున్నాడని రాజకుమారులు తామే ఆ మందు దీసుకొస్తామని, తమకే ఆరాజ్యం యిప్పించమని రాజుతో చెప్తారు. ఎవరైతే ఆ మందు తీసుకొస్తారో వాళ్లకు తనరాజ్యం యిస్తానని రాజు వ్యక్తీకరిస్తాడు. ఆ మందు ఏడుసముద్రాలమధ్య ఒంటిస్తంభపు మేడలోనున్న రాజనగంధి కొప్పులో దొరుకుతుందని శరాబంది రాజకుమారులకు చెప్పి, అది తేవడానికి నలభైదినాలు గడువుబెడ్తాడు. ఆడదానికొప్పులో మందు తేవడానికి అన్నిదినాలెందుకంటూ రాజకుమారులు మూటా, ముల్లె సర్దుకొని మందుదీసుకరావడానికి ప్రయాణం కడ్తారు.

అడవిలో దారితప్పి రాజకుమారులు సూటిగా కానాపురికి చేరుకుంటారు.

అరవయినాలుగు కళలలో ఆరితేరిన దిట్ట రంగసాని మగ పురుగులన్నీ, ఆవిడముందర బలాదూర్. రాజకుమారులు రంగసాని మందిరసింహద్వారాన్ని చేరేసరికి అక్కడ ముందు పందెంయొక్క షరతులు తెలుస్తాయి. అవన్నీ లెక్కచేయకుండా ఆరాజకుమారులు మాయకు ఆటపట్టయిన కోటలో

పరిశీలించి ఎన్నో ధర్మసూక్ష్మాలు తెలుపుతూ ఆఖరుకు రంగసాని పరీక్షాగృహానికి చేరుకుంటారు. రంగసాని వాళ్లకు అక్కడ తన పరీక్షకు లొంగడమని సవాలిస్తుంది. తయారుగా ఉన్నామంటూ రాజకుమారులు రొమ్ము విరుస్తారు. ముందు మాయామంచం, తరువాత మాయకుర్చీమీద కూర్చోండని రంగసాని రాజకుమారులను కోరుతుంది. వాళ్లు అల్లా కూర్చోవడం తోనే రంగసాని మీటనొక్కుతుంది. ''అరుగునమ్మా పెళ్లి, అణిగెనమ్మ రంధి'' అంటూ వాళ్లందరు ఎన్నో అవమానాలకు గురవుతారు. చేసేదిలేక ఓడిపోయామంటూ రాజకుమారులు రంగసానిముందు ఒప్పుకొంటారు. ఎంతోమంది యిల్లాంటి మగాళ్లకు గుణపాఠం నేర్పిన రంగసాని వాళ్లను బందీలో వేయించి తతంగం చూస్తోంది.

నిర్ణయించిన గడువుకాలం దాటిపోయింది. రాజు సెలవిసిన రణంతో బాధపడుతుంటాడు. శరాబంది ఆయనకు తాపోపశమనం జేయడానికి ప్రయత్నిస్తాడు. తనకొడుకుల సత్తా తెలిసిన రాజు కొడుకులమీద ఆశలు నీళ్లొదిలి, మందుదీసుకొచ్చి తన రాజ్యాన్ని తీసుకొమ్మని శరాబందిని కోరుతాడు. రాజాజ్ఞను శిరసావహించి శరాబంది ప్రయాణం కట్టాడు.

కోటలోనికి వచ్చినప్పటినుండి శరాబంది వాలకాన్ని కనిపెడుతున్న లలిత అతను మాణిక్యాంబ కొడుకేనని నిర్ధారణ చేసుకొని తన మనస్సులో ఆ విషయాన్ని అల్లా అట్టి పెట్టుకొంటుంది.

అరణ్యమధ్యాన పోతూ శరాబంది ఒక కొలనుదగ్గిర మంచినీళ్లు తాగుతుంటే ఒక మానవ కంఠధ్వని వినవస్తుంది. దారి తెలుసుకోవడం కోసమని ఆయన అక్కడకు వెళ్తాడు.

అక్కడ మంచి దబ్బపండు లాంటి యువతి కనిపిస్తుంది. ఆమె పేరు రత్నగంధి. యువకునికోసం తహతహలాడుతున్న ఆవిడ శరాబందిని చూచి చూడడంతోనే ఒళ్ళు పులకలెత్తుంది. మాటలు చెప్పి మందిస్తానంటూ శరాబందిని తన ఆభ్యంతర మందిరంలోకి తీసుకవెళ్ళుతుంది రత్నగంధి. తనను బుట్టలో వేసుకోవడానికి ప్రయత్నిస్తున్నదని తెలుసుకొన్నాక శరాబంది తన పితృకార్య నిర్వహణ ప్రయత్నంయొక్క పవిత్రతను నిర్దేశిస్తాడు. ఇంతలోనే రత్నగంధని పెంచుతున్న రాక్షసునికేక వినబడుతుంది. రత్నగంధి శరాబందిని

బిరగారుబల్లిగా పూర్చేస్తుంది. తన ఒంటరి జీవితాన్ని, గూర్చి రత్నగంధి రాక్షసునిదగ్గిర దీనత్వంతో నివేదిస్తుంది. రాక్షసుడు చప్పబడి తాను వరుణ్ణి సంపాదించుకోమని, ఆమెకి ఏమీ హానిచేయనని హామీయిస్తాడు. జీవితం ధన్యమయిందంటూ శరాబందిని రాక్షసుడికి చూపెడ్తుంది రత్నగంధి. రాక్షసుడు యుద్ధాన్ని దీవించి వెళ్ళిపోతాడు. ఐహిక సుఖాలను అనుభవించమని రత్నగంధి శరాబందిని వేడుకుంటుంది. తన పని పూర్తి కానిదే ఏవిధమైన సౌఖ్యాన్ని ఒల్లనని శరాబంది నిక్కచ్చిగా చెప్పేస్తాడు. ఆదర్శ ఆ యువకుని సమక్షాన తనఆటలు సాగవని తెలుసుకొని అతని కార్యనిర్వాహణానికి తోడ్పడతానని తనమనోభావాన్ని వెల్లడిస్తుంది. తనపని పూర్తి అయ్యాక ఆవిడను భార్యగా స్వీకరించటానికి ఎల్లాంటి అభ్యంతరం ఉండదని శరాబంది అంటాడు. రత్నగంధి సంతోషపూర్వకంగా తన కృతజ్ఞను చూపెట్టి అతనికి ఎక్కడికి దీసుకుపోవాలంటే అక్కడికి దీసుకుపోయే ఒక కీలుగుఱ్ఱాన్నిస్తుంది.

కీలుగుఱ్ఱంమీద ఎక్కి ఆకాశమార్గాన శరాబంది యోజనగంధిఅభ్యంతర మందిరకలోకి ప్రవేశించి, నిద్రపోతున్న ఆవిడ కొప్పులోనుంచి మందు భరిణెను సంగ్రహించి వెళ్ళిపోతుంటాడు. ఆవిడ లేచి, జరిగిన సంగతి తెలుసుకొని, అతని సాహసానికి తగినశాస్తి చేయాలంటూ మాయ పల్లకీమీద శరాబంది వెనకాల పడుతుంది.

వీరభద్రుడు ఆకాశమార్గాన సమరానికి దిగుతున్న వీళ్ళిద్దరిని చూచి, శరాబంది శివవర ప్రసాదియైన తనతమ్ముడని, అతన్ని భర్తగా స్వీకరించమని యోజనగంధికి చెప్తాడు. తనరోషాన్ని ఉపసంహరించుకొని యోజనగంధిఅతనికి భార్య అయిపోతుంది. రాజకుమారులున్నచోటు వీరభద్రునివలన తెలుసుకొని శరాబంది కీలుగుఱ్ఱంమీద రంగసాని పరీక్షాగృహంలోకి సరాసరి వెళ్ళిపోతాడు.

అందరి మొగాళ్ళలాగా అతన్నిగూడా పరాభవించడానికి రంగసాని ప్రయత్నిస్తుంది. కాని శరాబంది వీరభద్రప్రసాదితమైన మాయకత్తెరతో ఆమె తతంగాన్ని అరికట్టేస్తాడు. రంగసాని తన ఓటమిని ఒప్పుకొని తన్ను భార్యగా స్వీకరించమని శరాబందిని వేడుకొంటుంది. ఆ ప్రతిపాదనను అతను నిరాకరిస్తాడు. చేసేదిలేక రంగసానితనజ్ఞాపకార్థం మాయాతివాచీని శరాబందికి

బహిష్కరిస్తుంది. కారాగార విముక్తులైన రాజకుమారులను శరాబంది అడవిలోని ఒకానొక సంకేత స్థలందగ్గర తనకోసం కాచుకొనుండమంటాడు. ఆ సంకేతస్థలానికి చేరుకుంటారు.

తనకోసం కాచుకొనున్న రత్నగంధిని, యోజనగంధిని కీలుగుఱ్ఱంమీద ఎక్కించుకొని శరాబంది అన్నలను చేరుకొంటాడు.

అతని దగ్గరకు మందు చూడడంతోటే రాజకుమారులకు గుండెలవిసిపోతాయి. ఇక రాజ్యం తమకు దక్కదనుకొని, శరాబంది నిద్రపోతుంటే అతన్ని పొడిచేసి మాయ తివాచీమీద రాజకుమారులు పారిపోతారు.

చంపబడ్డ శరాబంది ఏమవుతాడు?—

అడవిలోపల మాణిక్యాంబ గతి ఏమవుతుంది?—

ఇంతకూ పెద్దరాణి కుట్ర బయట పడుతుందా?—

రాజ్యం ఎవరికి దక్కుతుంది?—

ఈ ప్రశ్నల సమాధానాలకు మిగతా కథ చూడండి.



ద్వివేదుల సోమనాథశాస్త్రి

# మాయా లోకం

## పాటలు

---

### 1. సీమంతం పాట

శ్రీ జానకీదేవి సీమంతమునకు శ్రీశారదా గిరిజ చేరి దీవించిరి    శ్రీజాన॥
అందముగ చూలాలి నుదుటా చెంజిరిక తిలకంబు దీర్చి
జిలుగు చీనాంబరము గట్టి సరిగ పూవుల రవిక తొడగిరి    శ్రీజాన॥
వంకులా నెరికురులు దువ్వి పాపటను చెలువారదీసి
మొగలిరేకుల వాలుజడలో పారిజాతపు విరులు ముడిచిరి    శ్రీజాన॥
పొంకమగు నీలాలగాజులు కంకణంబు లలంకరించిరి
కడుపుచలువకు చలిమిడిని సీమంతినులు చెలిమియొడిని నించిరి    శ్రీజాన॥

### 2. మాణిక్యాంబ

ఏవిధి సేయుదువో — ఈశా నా కేవిధి సేయుదువో    ఏవిధి॥
నీవేగతియని నమ్మినదానా — ఏపాపము నేచేయగ లేదని
నీ వెరుగుదువో పరమేశా — ఈ పరీక్షలో నిలువగ జాలిన
ఆత్మశక్తి దయసేయుమురా    ఏవిధి॥

### 3. మాణిక్యాంబ

అకటా — నా జీవనదీ యిదియేమి అడవుల గుట్టలబడి పారున్
ఆడుట గుట్టలతో నేనా పాటలు పాడుట గుట్టల కొరకేనా
వీడెను జవ సత్వములన్నియు యీ పాడు కొండరాళ్లపై దొర్లగ
ఇంతేనా — ఇంతేనా — ఇంతేనా సౌఖ్యం బీ జన్మకు యిక యింతేనా
సుంతయైన దయలేదా దేవా ఎంతకాలమిటు ఓపిక బట్టుట — యింతేనా
— దేవా

## 4. కోయవాళ్లు

తారీనానని నని తరీనననీనా ఆహా తారీనానని తరీననీనా
ఆనందమే మనకానందమే—ఆహా—మనరాణికోక మంచిదొరబుట్టెనే
చిన్నదొరాబుట్టెనే—మంచిదొరబుట్టెనే జిల్లీహూ—జిల్లీహో—
జిందామరి—జిందామరి
తరీననీ తరీననీ తరీననీ తరీననీనా ఓ... ......
సుక్కాలలో సెందూరుడే—సక్కానైనా సిన్నావాడే
మక్కువైనా మన్నేరేడే మనకోనా ఎలసినాడే
అహా కన్నూల పండూవుగాను సూతామురారా
మనమూ పోదామురారా—మనమూ సూతామురారా
బంగారు పసికూన చెంచీతా పుట్టెనే మనకోనా చెంచీతా
నవ్వితే పువ్వులే చెంచీతా రువ్వునే కువ్వగా చెంచీతా
ఉంటాడె మనజంట చెంచీతా ఉండదేయిక తంట చెంచీతా
పులిసేయు మొనగాడె చెంచీతా అవుతాడె మనరేడు చెంచీతా
పులులా ఎన్నా ఉగ్గుపోసి—పండువెన్నెల పాలుతాపి
రండీ మన దొరతోగూడి—పండూగసేదామురారా
బల్ వేడూక సేదామురారా ఆహా—కన్నులకానందమూగ పండూగసేదాం
మనమూ వేడూకసేదాం మనమూ పండూగసేదాం.

## 5. మాణిక్యాంబ

ఆత్మయులింగవిభో—స్వయంభో—రక్షించుము నీవారము శంభో ఆత్మ||
భవయని నినొక్కసారి పిలిచితే భవపాశములు వదలునటా
శివశివయని చేరికొలిచితే అవిరళశుభములు దొరుకునట ఆత్మ||
గిరిజాపతి నీ నుతులం సేయగ తరముగాదు వేతలలవానికి
తిరమా యీ కొలువూలిన దానికి శరణుజేతు—జగదేకవిభో ఆత్మ||

## 6. లలితా—రాకుమారులు

లలితా—

భలే భలే నవభోజరాజా ప్రభువులౌతారా—తమరూ ప్రభువు
లౌతారా

కనకపు సింహాసనమును మీరు అలంకరిస్తారా భలే!

నవా భోజరాజు—

ఔనే మేమేయిక రాజౌతామే గద్దిమీద కూర్చుంటామే

మాటాడితె మరి నిలుచుంటామె

లలిత—

సెహబాస్!—తమరేమిటి బాబు సేనానాయకులా!—

మంచి మంచి దుస్తులు మీరూ ఎంచి తెస్తారా!—

తతతమకో!—మహామంత్రిలా?—దండము బాబయ్యా—

గొప్ప గొప్ప రణవైద్యుల మీదు కోటకు తెస్తారా!—

తమ కేమిటి ఉద్యోగము బాబూ కార్యదర్శిగారా?—

వచ్చే పోయే దాసివాళ్లను బహూకరిస్తారా!—

తప్పేదేమిటి చిన్న బాబులూ తమరు ప్రజలవండి—

అప్పటికన్నీ సరిపోతాయి అంతేనా బాబు?—

నాభోజరాజు—

బాగా చెప్పావే బహూ బాగా చెప్పావే

రాజే మనమైతే నిన్నూ రాణిని చేస్తామే—

లలిత—

రాణిని చేసైతే మీ తలలకు మెదడెక్కిస్తాగా

* * * * * *

## 7. తందానతాన పాట

అరెరె ! దట్టీగట్టి మందుకోస్సమై రాకుమారులంతా తం॥
బారు బారుగా బీగాలాడుచు బయలుజేరినారు తం॥
కొండలూ కోనలు గడిచి నడిచి తమ దారితప్పినారు తం॥
పండినపాపము బాటుమాప పెడదారిబట్టినారు తం॥
కానాపురినీ దరిసినారయా రాకుమారులంతా తం॥
అనగరానికి ఏలికసాని రాణిరంగసాని తం॥
మాయదారి మంత్రాలమారి వొయ్యారిరంగసానీ తం॥
అరువదినాలుగు కళలను నేనని అంకువేసినాది తం॥
నను గెలచినోరికి దాసిననేనని బిరుదుగట్టినాదీ తం॥
సానిగోరి బిరుదుకురికి మగవారు మొగ్గినారు తం॥
దానిబీరువిని తమ్ములుగోరి రయా నవాభోజరాజు తం॥
సాంతె గూటిలో దూకే యీగల సరళిచేరినారు తం॥
సానిదాని పెంగసాలలోనికి సాగబారినారు తం॥

## 8. శరాబందిరాజు—పద్యం

రామచాలింక నీదుబీరములు చాలు ధర్మమూర్తి వటంచు ఆదర్శనృపుడవంచు
నిను వర్ణించెదువారు లోకవంచకులు—నీవు నొక ఆత్మవంచకుడవు
శరముపట్టినదాది నీకష్టసుఖములందు నాపాలుగొని—నీపదవందనార్చ
నమ్మున్నశే జీవనమ్మగా నమ్మికొలుచు చున్నయిల్లాలి—అగ్ని సంశుద్ధురాలి
శీలము నెరుంగవా నీవు ?—స్వేచ్ఛ విడిచి పరుల మెప్పునకై కీర్తి పరుడ
వగుచు
నిండుచూలాలి కడుపులోనిసుగుమీద నైన దయమాలి ఘోరకానన నివాస
దండన విధించినట్టి పాతకుడవీవు ధర్మవిద్రోహి నీవు—

## 9. రత్నగంధి

ఎవరోయీ - నీ వెవరోయీ యీమాట తెలిపి పోవోయి ఎవ||
వెన్నెల వెండి పథాలను నీకై ఎన్నిదినాలీ ఎదురుచూపులూ
వన్నెకాడ నీ వయ్యారాల వలపూ అన్నియు నీవే నీవోయి -
నీవోయీ - నీ కేనోయ్

## 10. యోజనగంధి

శరత్కౌముదీమోదిత యామినీ హృదయాసనములో నవోదయములో
చలత్తరళతర చంచలాకళా కలిత జలకకలరావముతో
మెరసి పిలిచినావే -- నను దరిసి కలిసి పోలేవా__
ఈ యనంత విరహానల వేదన వేగునా -- బ్రతుకే వేగిపోవునా__
కలలనైన బిగికౌగిలిలోనా సోలసి నిదురపోలేనా —
యోజనగంధి చెలికత్తెలు__

నిదురబోవమ్మా__నిదురబోవమ్మా నిదురబోమారాణి__నిదురబోవమ్మా
హృదయవీణియమీటు మధురగీతికలలో సొదమలచి - ఎదమెత్తగ లతకరగి
కలలుంగా నిదు||
దివిమీది నెలవంక -- చేసాచి యూచగా చెవికింపుగా తారకలు --
జోలపాడగా
చెవిలోని చెంగలువ కనువిచ్చి కాయగా
పూలపానుపుపైన నీమాయలో కాన నిదు||

## 11. రంగసాని — చెలికత్తెలు

మనదే ప్రపంచమంతా — ఆహా మానినిరోంగా జగన్మయుంతా మన||
మనతో సమానులా మనకు బానిసలౌ మగవారు మన||

వాలుచూపుం సోకినతో నే సోలి__తూలి -_చేలయిపోయి
కేలుసోకిన నీరొ పురుషుల నేలుబిరుదు మనదే
రేలుల బిరుదు మనదే నే_— మన॥

## 12, మాణిక్యాంబ

అతివిచిత్రమా నీ మహిమ తెలియగ మనుజాల తరమా__
జైమహాదేవశంభో__జైజై మహాదేవశంభో__
జైజై మహాదేవశంభో—
ఎరుగనైతిగద నీలీలా శివా !--నీ కేనన్ను గాచితివా
నీపాదములా నమ్మినవారికి నిత్యానందము గా__దేవా
జై జై మహాదేవశంభో-_జైజై మహాదేవశంభో.

## 13, తందానతాన పాట

కోటలోన కాంభోజరాజా కుర్రింగి, కుమిలిపోయూ తం॥
పూటపూటగ మూగా పొర్లిపుచ్చుతూ పోగులు ముడెనండీ తం॥
మాణిక్యాంబను మనసులో పలా మరువ లేమురాజా తం॥
బొను కాదనీ రాణులమాటలు కెదురుచెప్పలేదు తం॥
తెలివిలేని తన కొడుకులజూచి తెక తెక పడతాడు తం॥
తలచి తలచి మహారాజుమనసులో తల్లడిల్లుతాడు తం॥
మగడుపిడితా మాణిక్యాంబా మమతనీడలేకా తం॥
శగలుపొగలు గా దిగులు చెందుతూ వగపు గాచుకుంటూ తం॥
తనదు ఆకలా తనయూపిలోనే పెనుచుకొన్న దండీ తం॥